


గడీల పాలనను అంతమొందించి, ప్రజా పాలనను తెచ్చారు...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 07 డిసెంబరు , 2025 | పేజీలు : 06

## ఎస్‌ఎల్‌బిసి పూర్తి చేసే అవకాశం కాంగ్రెస్‌కి దక్కడం

# నియోజకవర్గ ప్రజల అదృష్టం

### దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

### పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో ప్రాజెక్టుల్లోకి నీళ్లు ఎక్కడ నుండి తేవాలో తేల్చలేదు

### కేవలం కాలయాపన చేశారని ధ్వజం





**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల చిరకాల వాంఛ ఎస్‌ఎల్‌బిసి డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేసే అవకాశం మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి రావడం దేవరకొండ నియోజకవర్గ ప్రజల అదృష్టమని ప్రజా పాలనలో పూర్తి చేయనున్నామని సిఎం రేవంత్‌రెడ్డి పూర్తిగా సహకారం అందిస్తున్నారని ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలో ఎస్‌ఎల్‌బిసి, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ నియోజకవర్గంలోని లిఫ్టులు పూర్తి కానున్నాయని దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్ అన్నారు. శనివారం దేవరకొండలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవాల బహిరంగ సభలో ఎంఎల్‌ఏ బాలునాయక్ మాట్లాడుతూ పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో ప్రాజెక్టుల్లోకి నీళ్లు ఎక్కడ నుండి తేవాలో తేల్చలేదని కేవలం కాలయాపన చేసి చేతులు దులుపుకున్నారని ఆయన అన్నారు. ఎస్‌ఎల్‌బిసి పూర్తి అయితే దేవరకొండ, మునుగోడు నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం తీరనుందని అన్నారు. పెండ్లిపాకల రిజర్వాయకు నిధులు మంజూరు చేయాలని, నియోజకవర్గంలోని లిఫ్టులను పూర్తి చేయాలని, కూలిపోయే దశలో ఉన్న ప్రభుత్వ బాలుర కళాశాల, పాఠశాల భవనం నూతనంగా నిర్మించాలని, ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని 200 పడకలకు అప్‌డేట్ చేయాలని మోటార్ వెహికల్ ఆఫీసు ఏర్పాటు చేయాలని, నియోజకవర్గంలోని పీహెచ్‌సిలను 30 పడకల ఆసుపత్రులుగా మార్చాలని, గిరిజన ప్రాంతమైన చందంపేట మండల పరిధిలోని పోలేపల్లి వద్ద ఐటిఐ ఏర్పాటు చేయాలని, పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, పాఠశాల నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని, గ్రామాలకు బిటి రోడ్ల నిర్మాణం పట్టణంలో అంతర్గత రోడ్ల నిర్మాణాలకు నిధులు కేటాయించి దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డి చొరవ చూపాలని కోరారు. కష్టకాలంలో నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించారని దేవరకొండ నియోజకవర్గంలో ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమం కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా ప్రజా పాలనలో దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి చేసేందుకు అత్యధిక నిధులు కేటాయించి నియోజకవర్గాన్ని అభివృద్ధిచేసేందుకు చొరవ చూపాలని కోరారు. పదేళ్ల బిఆర్‌ఎస్‌పాలనలో గ్రామాల్లో అభివృద్ధి పడకేసిందనిప్రజా పాలనలో ప్రజల అభీష్టం మేరకు ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్రామాల రూపురేఖలు మార్చేందుకు సిఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపి అభివృద్ధికి బాసటగా నిలవాలని ఈసందర్భంగా ఎంఎల్‌ఏ బాలునాయక్ సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు.

# సాగర్ టూ శ్రీశైలం... యాత్ర -2

### పూర్తిస్థాయి పర్యాటకులతో..





**ప్రజాపక్షం/నందికొండ:** ఏడాది విరామం తర్వాత రిజర్వాయర్ నిండుకుండలా మారి రిజర్వాయర్ నీటిమట్టం 590 అడుగులకు చేరుకోవడంతో నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం యాత్ర గత శనివారం మొదటి యాత్ర ప్రారంభం కాగా ఒక వారం విరామం తర్వాత మళ్లీ శనివారం రెండవ యాత్రకు సిద్ధమైంది. మొదటి యాత్రకు ఆశించిన స్థాయిలో యాత్రకులు లేక యాత్రనుకొంసాగించగా రెండ వ యాత్రకు పబ్లిసిటీ జరగడంతో లాంచీ స్టేషన్ నుంచి సాగర్ జలాశయం మీదుగా తెలంగాణ పర్యాటక శాఖ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన లాంచీలో శ్రీశై లం వెళ్లేందుకు శనివారం విద్యార్థులు,పర్యాటకులు భారీ సంఖ్యలో తరలి వచ్చా రు. ఈ యాత్ర దట్టమైన నల్లమల అడవుల నడుమ కృష్ణవేణి తరంగాలపై లాంచీ లో ప్రయాణం అనేది ఒక మధురమైన అనుభూతిని కలిగిస్తుంది. నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం వరకు కృష్ణా నదిలో 6 గంటల పాటు సాగే సుదీర్ఘ లాంచీ ప్రయాణం ఆనందాన్ని ఆహ్లాదాన్ని పంచిస్తోంది. అనడంలో ఎటువంటి సందే హం లేదు తెలంగాణ పర్యాటక శాఖ అందుబాటులోకి తెచ్చిన ఈ యాత్ర నేడు రెండవసారి పూర్తిస్థాయి పర్యాటకులతో సిద్ధమైంది. పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకోవడంతో సాగర్ వద్ద నేడు పర్యాటకుల సందడి నెలకొంది. ప్రతి శనివారం ఉదయం 9 గంటలకు నాగార్జునసాగర్ నుంచి లాంచీ బయలుదేరి శ్రీశైలానికి సాయంత్రం 3 గంటలకు చేరుకుంటుందని మరుసటి రోజు ఉదయం 9 గంటలకు శ్రీశైలం నుంచి బయలుదేరినాగార్జునసాగర్‌కు సాయంత్రం 3గంటలకు చేరుకుంటుందని పర్యాటక శాఖ తెలిపింది.



## సిపిఐ సర్పంచ్ అభ్యర్థికి సిపిఐ మండల కార్యదర్శి విరాళం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలోని రాఘవాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థి ఎండి.నయీమ్‌కి ఎన్నికల ఖర్చు నిమిత్తం సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్ రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం పేదల కోసం, గ్రామాభివృద్ధి ప్రజల వెంటే ఉండే గ్రామ సర్పంచ్‌గా అధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ఓటర్లను కోరారు. ఆయన వెంట సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కూరేళ్ల మచ్చగిరి పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా కాంగ్రెస్ వార్డు మెంబర్ సంతోష్ యాదవ్



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి మండలం శివారెడ్డి గూడెం మొదటి వార్డు మెంబర్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన చిలుకల సంతోష్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రత్యర్థి పార్టీ నుండి ఒకే ఒక అభ్యర్థి పోటీగా నామినేషన్ వేయడంతో గ్రామ అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని అభ్యర్థిని భుజ్జగించడంతో తన నామినేషన్‌ను శనివారం ఉపసంహరించుకున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 1వ వార్డు మెంబర్‌గా ఎన్నికైనట్లుగా ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థి చెలుకుల సంతోష్ యాదవ్ ఎన్నికలు పూర్తయ్యాక కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన వార్డు మెంబర్ల బలంతో ఉప సర్పంచ్‌గా ఎన్నుకునే అవకాశం ఉంది.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా



**ప్రజాపక్షం/వలిగొండ :** నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మండలంలోని నాతాల్ల గూడెం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కౌవడి లలిత ఐలయ్య అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని పదవి కోసం కాదు ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానన్నారు. స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామానికి నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు.

## నా గెలుపే ముఖ్యం

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం లింగరాజు పల్లి గ్రామాన్ని అభివృద్ధి పాదంలో నడిపిస్తానని అభివృద్ధి నా లక్ష్యమని గ్రామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగస్వామి బొడిగె అన్నారు. నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అంతేకాకుండా గ్రామంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ఎవరి సమస్యలను పరిష్కారం కోసం సహకరిస్తానని గ్రామంలో సమస్యలపై ప్రభుత్వంతో పోరాడి నిధులు తీసుకొచ్చి గ్రామ సమస్యల పరిష్కారం చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.

## కోర్టు భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ నూతన కోర్టు భవన నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మి శారద అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. శనివారం వారు కోర్టు భవన పనులను పరిశీలించి మాట్లాడారు. అనంతరం కోదాడ బార్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కోర్టులో కనీస సౌకర్యాలు లేకుండా న్యాయమూర్తులు, న్యాయవాదులు కక్షిదారుల కోసం ఇబ్బందులు పడుతూ పనిచేస్తున్నారన్నారు. త్వరలోనే నూతన భవన పనులు పూర్తి చేసుకుని అందుబాటులోకి తీసుకుని రావాలని సూచించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు కోదాడకు జిల్లా అదనపు న్యాయస్థానం కేటాయించాలని, మోతే మండలాన్ని కోదాడ జూరిడీక్షన్‌లో కలపాలని, 4కోర్టులకు సరిపడ స్టాఫ్‌ను కేటాయించాలని కోరారు. వీరి విజ్ఞప్తిని పరిశీలిస్తామన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా అదనపు న్యాయమూర్తి చౌహాన్, సీనియర్ సివిల్ జడ్జీ కె.సురేష్, జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య, ఎం.డి ఉమర్, బార్ అసోసియేషన్ ఉపాధ్యాక్షులు ఉయ్యాల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, కమిటీ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## శివారెడ్డి గూడెం సర్పంచ్‌గా బొక్క మల్లారెడ్డి ఏకగ్రీవం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ప్రస్తుతం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రెండవ దశలో జరుగు పోచంపల్లి మండలంలోని 21 గ్రామాల సర్పంచి ఎన్నికలలో మొదటిసారిగా శివారెడ్డి గూడెం సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన బొక్క మల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శివారెడ్డి గూడెం గ్రామ సర్పంచిగా జనరల్ కేటగిరీకి కేటాయించగా కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీ నుంచి అలాగే స్వతంత్ర అభ్యర్థులుగా మొత్తం 5 మంది నామినేషన్లు వేశారు. గ్రామస్తులు రైతులు పెద్దలు ప్రజా ప్రతినిధులు గ్రామ అభివృద్ధి, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం సర్ది చెప్పడంతో బిజెపి పార్టీ మేకల రవీందర్ రెడ్డి ముందుగానే తన నామినేషన్ను ఉపసంహరించుకోగా బిఆర్ఎస్ పార్టీ, ఇతరుల అభ్యర్థులు శనివారం గ్రామ ప్రజల వినతి మేరకు విత్ డ్రా చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన బొక్క మల్లారెడ్డి ఒకే ఒక నామినేషన్ మిగిలి ఉండటంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ప్రకటించారు. ఏకగ్రీవానికి సంపూర్ణ సహకారం అందించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు శివారెడ్డి గూడెం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, మండల నాయకులు చిలుకల సంతోష్ యాదవులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థికి భువనగిరి ఎమ్మెల్యే, సామాజిక మాధ్యమాల వేదికగా అభినందనలు తెలిపారు.

## కెరీర్లో ఎదగాలంటే నిరంతర అభ్యాసం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** విద్యార్థులు ఉన్నత చదువులతో తమ కెరీర్లో శిఖరంలా ఎదగాలంటే నిరంతర అభ్యాసం అవసరమని క్యాప్జెమిని ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, సిటీవోముంబై ముకేశ్ జైన్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో కెరీర్ క్లారిటీ ఇన్ టెక్ అనే అంశంపై శనివారం ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముకేశ్ జైన్ మాట్లాడుతూ టెక్ ప్రపంచం ఎల్లప్పుడూ మారుతూ ఉంటుందని, ఈ రంగంలో విజయం సాధించాలంటే జిజ్ఞాసతో ఎల్లప్పుడూ కొత్త విషయాలను నేర్చుకోవాలని పేర్కొన్నారు. ఏవైనా సమస్యలు, సవాళ్లు ఎదురైనప్పుడు భయపడకుండా, వాటిని పరిష్కరించడానికి సృజనాత్మక ఆలోచనతో ముందుకు వెళ్లాలన్నారు. వైఫల్యాల నుండి నేర్చుకోవాలనే దృక్పథం ముఖ్యమని చెప్పారు. విద్యార్థులు తమ జీవితంలో ఎదురయ్యే సవాళ్లను సానుకూల దృక్పథంతో నూతన అవకాశాలుగా మార్చుకోవాలని హైదరబాద్లోని ఏఆర్సీఐ డైరెక్టర్ డాక్టర్ ఆర్.విజయ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. పరిశోధన, ఇంజనీరింగ్ రంగాల్లో సవాళ్లు సహజమని, వాటిని చూసి భయపడకుండా, సమస్య పరిష్కారానికి తొలి అడుగుగా భావించాలని సూచించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు, ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బండకొత్తపల్లి పాఠశాలలో బ్యాగ్‌లెస్ డే...




**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లి పాఠశాలలో శనివారం బ్యాగ్ లెస్ డే నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎర్ర సుధాకర్ మాట్లాడుతూ బ్యాగ్ లెస్ డే కార్యకలాపాలు సమగ్ర, అనుభవపూర్వక అభ్యాసం పై దృష్టి సారిస్తాయని, పాఠ్య పుస్తకాలకు మించి క్రీడలు, కళలు, తోటపని , సాంస్కృతిక కార్యక్రమాలు వంటి ఆచరణాత్మక వినోదంతో విద్యార్థుల ఒత్తిడిని తగ్గించడానికి మరియు విద్యార్థులలో సృజనాత్మకత, సామాజిక నైపుణ్యాలు మరియు ఆచరణాత్మక జీవిత సామర్థ్యాలను పెంపొందించడానికి ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉషశ్రీ, శ్రీధర్, తిరుపతి, మౌనిక, ప్రియాంక, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## వట్టిమర్తి వాసికి డాక్టరేట్



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన నర్రా లవేందర్‌రెడ్డికి కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ప్రొఫెసర్ కాత్యాయనీ విద్మహే గారి పర్యవేక్షణలో 'నల్లగొండ జిల్లా రెడ్డి కుల సంప్రదాయాలు, అధ్యయనం' అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను లవేందర్‌రెడ్డికి తెలుగు శాఖ నుండి డాక్టరేట్ ప్రధానం చేస్తున్నట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ రాజేందర్ ప్రకటించారు. ప్రస్తుతం నర్రా హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో గల డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులను నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా వట్టిమర్తి ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు నర్రా శేఖర్‌రెడ్డి, సాగర్ల సత్తయ్య, ప్రధాన కార్యదర్శి బూరుగు రమేష్, సభ్యులు దూదిగామ స్వామి, బూరుగు వెంకన్న, నర్రా రవిందర్ రెడ్డి, మునుగోటి స్వామి తదితరులు లవేందర్‌కు అభినందనలు తెలియజేశారు.

## రిజర్వేషన్లపై 50శాతం పరిమితిని ఎత్తివేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రిజర్వేషన్లపై ఉన్న 50శాతం ఉన్న పరిమితిని ఎత్తివేయాలని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను కల్పించాలని కోరుతూ ఈనెల 15, 16 తేదీల్లో నిర్వహిస్తున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. శనివారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఛలో ఢిల్లీ గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. బీసీలను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే ప్రస్తుతం జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి బీసీల రాజకీయ చైతన్యాన్ని చాటి చెప్పాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి బీసీ రిజర్వేషన్లపై ప్రధాని మోడితో చర్చించకపోవడంతో దారుణమన్నారు. ఈనెల 15, 16న జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమానికి బీసీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, బంటు కవిత, జ్వాలా వెంకటేశ్వర్లు, అశోక్, విజయ్, ఉమా, విజయలక్ష్మి, మమత, జ్యోతి, శ్రీలత, శ్రీనివాస్, నాగయ్య, సందీప్, రాంబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బంగారిగడ్డ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ప్రభాకర్



**ప్రజాపక్షం/చండూరు:** కాంగ్రేస్‌లో ఉంటూ పార్టీ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం అన్నారు. శనివారం ఆయన చండూరులో మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా పనిచేస్తూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ పార్టీ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేయడం వలన కాంగ్రేస్ పార్టీ నుండి బంగారిగడ్డ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయపల్లి చెన్నయ్య, జోగిగూడెం గ్రామానికి చెందిన వట్టి శ్రీను, కస్తాలకు చెందిన బొమ్మరబోయిన రమేష్ అను కాంగ్రేస్ పార్టీ నుండి సస్పెన్షన్ చేస్తున్నట్లు ప్రకటించారు. వీరి స్థానంలో బంగారిగడ్డ గ్రామ శాఖ అధ్యక్షుడుగా బొడ్డు ప్రభాకర్ , తాస్కానిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడుగా ఆవుల నరేష్ ను నియమించడం జరిగిందని తెలిపారు. ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు చండూరు మండలంలో ఎవరైన మండల కాంగ్రేస్ అధ్యక్షుడి అనుమతి ప్రకారమే నడుచుకోవాలని పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించి పార్టీకి నష్టం చేకూర్చే వారిపై తీవ్రమైన చర్యలు ఉంటాయని అన్నారు.

# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం





**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అణగారిన వర్గాల హక్కుల సాధనకు అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఫెయిత్ బంజారా ఆశ్రమ వ్యవస్థాపకులు, సామాజికవేత్త, పాస్టర్ ధీరావత్ హన్యానాయక్ అన్నారు. భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకోని శనివారం వృద్ధులు, వికలాంగులకు పండ్లు పంపిణి చేసి అన్నదానం చేశారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి బీఆర్.అంబేద్కర్ వర్ధంతిని శనివారం షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాడుగుల శ్రీనివాస్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ జాడి రాజు, తాళ్లపల్లి రవి, ముండ్లగిరి కాంతయ్య, దారం మల్లేష్‌యాదవ్, పెరుమాళ్ల ధనమ్మ, బంటు కవత, లలిత, నర్సయ్య, విజయ్, జానయ్య, సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి, విగ్రహానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటిలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం వాడ వాడలా ఘణంగా జరుపుకున్నారు. మహానీయుల విగ్రహాల కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే మండలంలోని వెలిమినేడు గ్రామంలో సిపిఎం నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిట్టనగేష్‌లు, స్థానిక మున్సిపాలిటి మార్కెట్ కాంప్లెక్స్‌లోని కార్యాలయంలో ప్రజాపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి, ఎంఆర్‌పిఎస్ నాయకులు మేడి శంకర్, ఎరసాని గోపాల్‌లు, సామాజిక సమరసత దివాస్ పేరుతో ఎబివిపి నాయకులు అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** భారత దేశ రాజ్యాంగ నిర్మాణం కోసం కృషి చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను స్పూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ పయనించాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని ఖమ్మం రోడ్డు సమీపంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అందించినటువంటి రాజ్యాంగం అనే ఆయుధంతో బిసి రిజర్వేషన్లు సాధించుకుందామని ఎవరు కూడా ఆత్మబలి దానాలకు పాల్పడవద్దని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్ కోరారు. శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక రైతు బజార్ మార్కెట్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ కిరణ్ ముదిరాజ్, నాయకులు భరత్, స్వామి, చందు, వెంకట్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ:** ప్రపంచవ్యాప్తంగా అద్భుత మేధావిగా గుర్తింపు పొందిన డా॥ బి.ఆర్ అంబేద్కర్ భారతీయుడు కావడం మనందరం గర్వించదగ్గ విషయమని కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం కోదాడ పట్టణ కాంగ్రేస్ అధ్వర్యంలో హుజూర్‌నగర్ రోడ్డులోని నిర్వహించిన వారి 69వ వర్ధంతి వేడుకలలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగెట్ చింతకుంట లక్ష్మినారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ ఏర్నేని వెంకటరత్నంబాబు, కాంపాటి శ్రీణు, కందుల కోటేశ్వరావు, చింత బాబుమాదిగ, గంధం యాదగిరి, పంది తిరపతయ్య, ఎస్‌కె బషీర్, పిడతల శ్రీను, గంధం పాండు, గుండెపంగు రమేష్, పుల్లయ్య, శేషు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీలో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురష్కరించుకొని దళిత సంఘాల ఐఖ్యవేదిక కో ఆర్డినేటర్ అన్నెపర్తి యాదగిరి ఆద్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అన్నెపర్తి యాదయ్య, అన్నెపర్తి మల్లేశం , బుషిపాక నగేష్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు శీలం స్వామి, ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు అంజయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భువనగిరిలో జై భీమ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పువ్వుల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ జిల్లా అధ్యక్షులు కొమ్ము జగదీష్ బాబు, జేఏసీ జై భీమ్ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎలవర్తి శ్రీనివాస్, జై భీమ్ ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు గూడ నర్సింగరావు, జై భీమ్ స్వర్ణగిరి అధ్యక్షుడు ఎస్.కె నిజాం, కార్యవర్గ సభ్యులు ఎస్కే జాంగిర్, రాజు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం /హాలియా:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని హాలియాలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఆయన వర్ధంతి సందర్భంగా హాలియా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** గొట్టిపర్తి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పూలమాలతో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను తెలియజేస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలకల వెంకన్న యాదవ్, పాశం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామం సిపిఐ సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని, గ్రామ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి ప్రజా సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని సిపిఐ అభ్యర్థి చలిగంజి వీరస్వామి అన్నారు. శనివారం తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించి డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

## మొబైల్ ఎక్స్‌రే మిషన్‌తో పరీక్షలు



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆర్టీసీ ఉద్యోగులు, ఎల్లారెడ్డి గూడెం ఏపీ లింగోటం నార్కట్‌పల్లి గ్రామాలలో గల ఉలనురేబుల్ పాపులేషన్‌కు మొబైల్ ఎక్రే మిషన్తో పరీక్షలు నిర్వహించి మందులని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ ఎన్. టి. ఈ.పి. సిబ్బంది అజయ్ కుమార్ సైదులు పర్యవేక్షకులు చంద్రకళ వెంకటమ్మ ఆరోగ్య సిబ్బంది అశాలు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌కు ఎమ్మెల్యే సన్మానం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండలం వడపర్తి గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ నుండి ఏకగ్రీవంగా ఎన్నికైన మానసకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భువనగిరి మండలంలో అత్యధిక సర్పంచ్ సీట్లు మేమే గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలపర్చిన సిపిఐ అభ్యర్థిగా వెంపటి శ్రీను



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మండలం కేంద్రం లోని మేజర్ గ్రామ పంచాయతీ 1 వ వార్డ్ మెంబర్‌గా కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థి వెంపటి శ్రీను బరిలో ఉన్నా రు. ప్రతి నిత్యం ప్రజలతో మమేకమై తలలో నాలుకగా మెలిగిన శ్రీనును 1 వార్డ్ మెంబర్‌గా ఆశీర్వదించాలని సర్పంచ్ అభ్యర్థి జెర్రిపో తుల భరత్ గౌడ్ ప్రచారం నిర్వహించారు. వార్డులో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అభ్యర్థి వెంపటి శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

## రమణారెడ్డికి వీనస్ ఇంటర్నేషనల్ రీసెర్చ్ అవార్డు



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** వీనస్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారు చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫసర్ డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి మార్కెటింగ్ రంగంలో తన పరిశోధనకు వీనస్ ఇంటర్నేషనల్ రీసెర్చ్ అవార్డు అందుకున్నారు. సంస్థ ప్రతినిధులు పురస్కారంతోపాటు ప్రశంసపాత్రం అందజేసి సన్మానించారు. అవార్డు అందుకున్న వెంకటరమణారెడ్డిని ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్ ,రిజిస్టర్ అల్వాల్ రవి అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## కొప్పుల కోటమ్మలక్ష్మారెడ్డి బిఆర్ఎస్‌లో చేరిక



**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** మండలంలోని రామలక్ష్మి పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పుల కోటమ లక్ష్మారెడ్డి పార్టీకి రాజీనామా చేసి శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొప్పుల కోటమలక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేశానని గుర్తు చేసుకున్నారు. అయినా సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరినానని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి విత్‌డ్రా అయి నన్ను సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించినందుకు సర్పంచ్ అభ్యర్థికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ సర్పంచ్ బెల్లంకొండ బ్రహ్మ, గ్రామ శాఖ అధ్యక్షులు అంజిరెడ్డి, రైతు సమన్వయ అధ్యక్షులు అన్నెం వెంకటరెడ్డి, సోమిరెడ్డి పాల్గొన్నారు.

## 580 నామినేషన్లు దాఖలు

**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూరు మండలంలో రెండవ సాధారణ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఈనెల 03, 04, 05 తేదీల్లో మూడు రోజులు పాటు నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీవో ఇందిర తెలిపారు. మండలంలో 20 గ్రామపంచాయతీ సర్పంచులకు 124 నామినేషన్లు, 170 వార్డు మెంబర్లకు 456 నామినేషన్లు వచ్చినట్లు ఇందిర తెలిపారు.

## నాయుడుపాలెం సర్పంచ్ ఏకగ్రీవం



**ప్రజాపక్షం/హాలియా:** నాయుడుపాలెం గ్రామ సర్పంచ్‌గా కందుల మదన్ మోహన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం కాంగ్రెస్ అభ్యర్థిగా సర్పంచ్ బరిలో నిలిచిన కందుల మదన్మోహన్ రెడ్డి అభ్యర్థిత్వం ఒకటే మిగలడంతో ఆయన ఏకగ్రీవ సర్పంచి ఎన్నికయ్యారు. నాయుడుపాలెం గ్రామం జనరల్ అభ్యర్థికి రిజర్వ్ కావడంతో ఇక్కడ సర్పంచ్ అభ్యర్థిగా మదన్ మోహన్ రెడ్డి, టిఆర్ఎస్ నుండి రమావత్ బాలాజీ నాయక్‌లు వేశారు.ఈక్రమంలో నామినేషన్ల ఉపసంహరణ శనివారం జరిగింది.బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి రమావత్ బాలాజీ నాయక్ తన సర్పంచ్ అభ్యర్థిత్వాన్ని అధికారుల సమక్షంలో ఉపసంహరించుకున్నారు. మిగిలిన ఒకే ఒక నామినేషన్ మదన్ మోహన్ రెడ్డి ది ఉండడంతో ఆయనను ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నికైనట్లు తెలిసింది. అయితే అధికారులు దీనిని అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. సర్పంచ్ అభ్యర్థిగా ఏకగ్రీవమైన మదన్ మోహన్ రెడ్డి తన వెనుకకు సహకరించిన గ్రామ పెద్దలకు గడపగడపకు తిరుగుతూ అందరికీ అభినందనలు తెలిపారు.

## సేవ ద్వారానే మానసిక ప్రశాంతత



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** సేవ ద్వారానే మానసిక ప్రశాంతత లభిస్తుందని రీచ్ అండ్ కేర్ వ్యవస్థాపకులు జాన్ వర్గీస్ అన్నారు. శనివారం మండలంలోని కీతవారిగూడెం (గ్రామంలో భర్తలను కోల్పోయి దీనస్థితిలో ఉన్న పేద కుటుంబాలకు జీవనోపాధి కల్పించేందుకు మహిళలకు 40 కుట్టు మిషన్లు అందించినట్లు తెలిపారు. తల్లిదండ్రులను కోల్పోయి చదువుకోవాలని తపన ఉన్న పిల్లలకు ఉచితంగా ఇంగ్లీష్ మీడియం హస్టల్‌లో కీతవారిగూడెంలో ఎంతోమందికి విద్యను అందిస్తున్నానని అన్నారు. అణగారిన వర్గాల వారిని ఆదుకునేందుకు రీచ్ అండ్ కేర్ సంస్థ ద్వారా అనాధ కుటుంబాలను ఆదుకుంటున్నట్లు తెలిపారు. దాతల సహయ సహకారాలతో కులమత బేదాలు లేకుండా అందరికి సహయం అందిస్తున్నట్లు, పాస్టర్ దయాకర్ సువార్త దంపతుల ద్వారా ప్రతి సంవత్సరం ఆడపడుచులకు జీవనోపాధి అందించే విధంగా కుట్టు మిషన్లు అందించడమే కాకుండా మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి ఎస్‌కె చాంద్‌మియా, గరిడేపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొండ సైదులుగౌడ్ బొల్లెపల్లి రామనాధం, సుందరి వీర రాఘవయ్య, శ్రీనివాస్, కృష్ణమూర్తి, ముత్తినేని సోమయ్య పాల్గొన్నారు.

## నాగారం సర్కిల్‌లో 22 సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించాం

**ప్రజాపక్షం/అర్వపల్లి :** నాగారం సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 22 సమస్యాత్మక గ్రామాలు ఉన్నట్లుగా గుర్తించామని సిఐ డి నాగేశ్వరరావు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డిగూడెం మూడు మండలాలలోని గ్రామ పంచాయితీ ఎన్నికల పోలింగ్ ఉన్నందున సమస్యాత్మక గ్రామాలను గుర్తించినట్లు తెలిపారు. నాగారం మండలంలోని డి.కొత్తపల్లి, లక్ష్మాపురం, మాచిరెడ్డిపల్లి, నాగారం, పసునూరు, పస్తాల, వర్ధమానుకోట, తిరుమలగిరి మండలంలో గుండెపురి, జలాల్‌పురం, కన్నారెడ్డికుంటతండ, మామిడాల, తాటిపాముల, తొండ, వెలిశాల, కొక్యనాయక్ తండ, జాజిరెడ్డిగూడెం మండలంలో జాజిరెడ్డిగూడెం, కొమ్మాల, కుంచమర్తి, తిమ్మాపురం, అడివెంల, కాసర్లపహాడ్, అర్వపల్లి ఈ గ్రామాలలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికలకు 300 మంది పోలీస్ బలగాలను కేటాయించామన్నారు. 30 టి సెక్షన్ పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని అన్నారు. ఈ యాక్ట్ డిసెంబర్ 17 వరకు అమల్లో ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీలు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు చేయకూడదని ఎలాంటి పటాకులు పేల్చవద్దని, డిజెలకు అనుమతి లేదని చెప్పారు. ఈ సమావేశంలో అర్వపల్లి ఎస్ఐ సైదులు, నాగారం ఎస్ఐ చిరంజీవి, తిరుమలగిరి ఎస్ఐ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## బల్లూగ్గరి స్నేహ ప్రచారం



**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** మండల పరిధిలోని గణపవరం గ్రామంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి బల్లూగ్గరి స్నేహ ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. 1992 /93 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు ఆమెకు అండగా ఉంటూ స్వతహాగా వారి ఖర్చులను వారు ఖర్చు పెట్టుకుంటూ వినూత్న రీతిలో ప్రచారం చేస్తున్నారు. పదవ తరగతి బ్యాచ్ గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేసిన సంఘటనలు మెండుగా ఉన్నాయి. బల్లూగ్గరి స్నేహ గెలుపుకై నిరంతరం కృషి చేస్తామని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో విద్యావంతులు, సేవ కార్యక్రమాలలో నేను సైతం అంటూ ముందుండే స్నేహను గెలిపించుకుంటే గ్రామం అభివృద్ధి పథంలో ముందుంటుందనిఆమెను బరిలో నిలిపామని యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సానికొమ్ము తరుణ్ కుమార్ రెడ్డి, గాయం కరుణాకర్ రెడ్డి, జానీపాషా, శ్రీనివాసచారి, జానిమియా పాల్గొన్నారు.

## బిల్లు కాపీలను దగ్ధం చేయాలి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** దేశంలోని అన్ని గ్రామాలలో విత్తనాల బిల్లు, విద్యుత్ బిల్లు 2025 బిల్లు కాపీలను దగ్ధం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కవంతల కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో ఆ సంఘం జిల్లా కమిటి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటాలను తీవ్రతరం చేయాలని తెలిపారు. పంజాబ్ రైతులు, కార్మికులు అదే రోజున డివిజనల్, సబ్ డివిజనల్ విద్యుత్ కార్యాలయాలకు నిరసన ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండారి డేవిడ్ కుమార్, బొడ్డు శంకర్, గంట నాగయ్య, ఇందురి సాగర్, ఉదయగిరి పాల్గొన్నారు.





## ఈశ్వరా చారి మృతికి బిసి సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో

**ప్రజాపక్షం/వలిగొండ :** మండల కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో వలిగొండ చిట్యాల రోడ్డు రహదారిపై రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. మృతికి బీసీ రిజర్వేషన్ 42 శాతం పార్టీ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్, బిజెపి పార్టీలో నిర్లక్ష్యం కారణంగానే ఈశ్వరి చారి మనస్థాపనతో ఆత్మహత్య చేసుకున్నాడని బీసీ సంఘాల మండల అధ్యక్షుడు యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈశ్వరి చారి చావుతో కాదు పోరాడుతేనే మన హక్కులు సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రామచందర్, అంజయ్య, స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొండపర్తి బాలాచారి, మాజీ జెడ్పిటిసి మొగలి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పల్చం రమేష్, లీలా అధ్యక్షుడు పెరుమల యాదగిరి, పట్టణ అధ్యక్షుడు నానాచర్ల రమేష్ బాబు, స్వామి, దాసోజు వీక్లాచారి పాల్గొన్నారు.

## మాధారం గ్రామ 6వ వార్డు సభ్యుడిగా వెంకటయ్య ఏకగ్రీవం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** బీబీనగర్ మండలంలోని మాధారం గ్రామ 6వ వార్డు సభ్యులుగా వెలువర్తి వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ 6వ వార్డు జనరల్ కేటగిరి కేటాయించగా మొత్తం ముగ్గురు నామినేషన్ దాఖలు చేశారు. సందెల స్వామి, సందెల పోశయ్యలు నామినేషన్ ఉపసంహరించుకోవడంతో వెలువర్తి వెంకటయ్య ఏకగ్రీవం అయినట్లు అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తనకు సహకరించిన వార్డు ప్రజలకు, పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏకగ్రీవంగా నలుగురు సర్పంచ్‌లు ఎన్నిక

**ప్రజాపక్ష/బీబీనగర్ :** ఈనెల 14న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న సర్పంచ్, వార్డు మెంబర్లకు గాను మండలంలోని మొత్తం 34 గ్రామాల్లో జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో శనివారం నామినేషన్ల ఉపసంహరణ ముగిసే సమయానికి మండలంలోని పల్లెగూడెం, ఎర్రబెట్టి తండా, రామనగుండ్ల తండా సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎంపీడీవో వై.శీనివాస్ రెడ్డి తెలిపారు. అందులో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎర్రబెట్టితండా, రామునిగుండ్ల తండ, పల్లెగూడెం కాంగ్రెస్ ఖాతాలో బోణి కొట్టాయి. ఎర్రబెట్టి తండా సర్పంచిగా భానోత్ సరోజ చందు నాయక్, రామునిగుండ్ల తండ గోపి నాయక్, పల్లెగూడెం అప్పిరెడ్డి బలరాం రెడ్డి, రావి పహడ్ తండాలో బిఆర్ఎస్ అభ్యర్థి శంకర్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.

## శంకర్ నాయక్‌ను అభినందన



**ప్రజాపక్ష/బీబీనగర్ :** మండలంలోని రావిపహాడ్ తండా గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బానోత్ శంకర్ నాయక్‌ని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్‌ను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## రెండవ దశ శిక్షణ కార్యక్రమం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** ప్రెసిడెంట్ అధికారులకు, స్టేజ్ 2 అధికారులకు, జోనల్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై రెండవ దశ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొనే మండలానికి చెందిన అధికారులు పోస్టల్ బ్యాలెట్‌లను ఆదివారం ఉదయం 10.30 నుండి సాయంత్రం 5:00 వరకు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, తహసిల్దార్ లావణ్య, ఎంపీడీవో రాములు నాయక్, ఎంపీఓ శ్యాం కుమార్ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# గోవులను తరలిస్తున్న వారిపై కేసు నమోదు






**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : అక్రమంగా గోవులను తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 05.12.2025న రాత్రి 11:30 గంటలకు, ఫిర్యాదుదారుడు రాజశేఖర్ రెడ్డి, కానిస్టేబుల్ అడ్డగూడూరు పిఎస్, పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఒక తెలుగు పిటిషన్ దాఖలు చేశారు. తాను, జి.ముత్తయ్యతో కలిసి డ్యూటీలో ఉండగా 05.12.2025న రాత్రి 08:30 గంటలకు పశువుల అక్రమ రవాణాకు సంబంధించి వారికి విశ్వసనీయ సమాచారం అందింది. సమాచారం మేరకు, వారు రాత్రి 11:00 గంటలకు వలిగొండ తొర్రూర్ రోడ్డులోని బొడ్డుగూడెం చేరుకున్నారు. వాహనాలను తనిఖీ చేస్తుండగా, ఎపి 38 Wy 0825 నంబర్ గల టాటా ఇంట్రో అను వెహిల్ ఆపారు. తనిఖీలో, వాహనంలో ఇద్దరు వ్యక్తులు మరియు మొత్తం 11 దూడలు (ఆడ దూడలు 11) ఉన్నట్లు గుర్తించారు. విచారణలో, మొదటి వ్యక్తి తన పేరును మేకల శ్రీను s/o రాంబాబు, వయస్సు: 34 సంవత్సరాలు, కులం: యాదవ్, ప్రాంతం: నామవరం గ్రామం, పాకరాయి పేట మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్. రెండవ వ్యక్తి తన పేరును పోకుర్తి శివ s/o అప్పయ్య, వయస్సు: 32 సంవత్సరాలు, కులం: యాదవ్, నామవరం గ్రామం, పకిరిపేట మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఇద్దరూ తాము యెలమంచి సంత అనకాపల్లి జిల్లాలో ఆ దూడలను కొనుగోలు చేసి, ఎపి 38 Wy 0825 నంబర్ గల ట్రాలీలో ఎక్కించుకుని, హైదరాబాద్‌కు వెళ్లి అక్కడ అమ్మాలని చూస్తున్నట్లు చెప్పారని అదేవిధంగా వారికి ఎలాంటి అనుమతి లేదని ఈ విషయంలో అవసరమైన చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేశాడు. అలాగే ఆ గోవుల్ని రాజాపేటలోని గోశాలకు అదే రాత్రి తరలించి, అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.

# హోంగార్డ్ ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయం : ఎస్పి

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం** : పోలీస్ శాఖలో హోంగార్డ్స్ ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయమని ఎస్పి రోహిత్ రాజ్ అన్నారు. 63వ హోంగార్డ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన ఎస్పి శాంతి కపోతాన్ని ఎగురవేశారు. పోలీస్ శాఖలో భాగంగా పనిచేస్తున్న హోంగార్డ్స్ ఆఫీసర్స్ నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వహిస్తూ హోంగార్డ్ ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘం అన్నారు. వరదల సంభవించినప్పుడు, ఎన్నికల సమయంలో, రోజువారీ విధుల్లో అంకితభావంతో సేవలందిస్తున్నారని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతాయుతమైన సేవలు అందిచడంతో పాటు పొరుగు రాష్ట్రాలలో కూడా ఎన్నికల బందోబస్తులో అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. నిత్యం క్రమశిక్షణతో మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. హోంగార్డుల సంక్షేమానికి అన్ని వేళలా ముందుంటామని చెప్పారు. ఆరోగ్యాల పట్ల అంతా జాగ్రత్తలు తీసుకోవాలని, విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. త్వరలో పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు హోంగార్డు ఆఫీసర్స్‌కు, హోంగార్డు రైజింగ్ డై సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల్లో బహుమతులు సాధించిన వారికి బహుమతులు అందజేసి, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసాపత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణతో పాటు సిఐలు శ్రీనివాస్, ప్రతాప్, కరుణాకర్, హోంగార్డ్ ఆర్ఐ నర్సింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, అసిసోయేషన్ అధ్యక్షులు సత్యనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమన్వయంతో ప్రతీ పంచాయతీని గెలుపించుకోవాలి



## తుంబూరు దయాకర్ రెడ్డి

**ప్రజాపక్షం/నేలకొండపల్లి** : పంచాయతీ ఎన్నికలలో పార్టీ నిబంధనలకు ఉల్లంఘించి తప్పు చేయాలని చూస్తే వేటు తప్పదని మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం లో శనివారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు...పంచాయతీ ఎన్నికలలో పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని సూచించారు. అలా కాదని పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా పని చేస్తే ఎంతటి వారైనా సరే సహించేది లేదని హెచ్చరించారు. అంతా కలిసి సమన్వయంతో పని చేసి ప్రతీ పంచాయతీ ని గెలిపించుకోవాలని సూచించారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ ని గెలిపించుకుని.. అభివృద్ధి చేసుకుంటే రానున్న కాలంలోమున్సిపాలిటీ గా చేసుకుందామని అన్నారు. అభ్యర్థి పసుపులేటి శ్రీలత ను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఇంచార్జీ రామూర్తి నాయక్, కోనాయిగూడెం అభ్యర్థి తిగుళ్ల భవాని, నాయకులు రాయపూడి నవీన్, బొందయ్య, వి.నాగేశ్వరరావు, వెంకన్న, జెర్రిపోతుల అంజిని, చెరుకూరి వీరభద్రం, మైశా శంకర్. జెర్రిపోతుల సత్యనారాయణ, కురాకుల నాగేశ్వరరావు, కడియాల నరేష్, వంగవీటి పవన్, మామిడి సుభద్ర, పాకనాటి కన్నారెడ్డి, మందడి నాగశ్రీను, తోట చలపతి, వుల్లోజిప్రభుదాసు, సురేష్; మునగంటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మూడు పంచాయతీలు ఏకగ్రీవం

## ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ



**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** మండలంలోని 32 గ్రామపంచాయతీలలో మూడు పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. ఆచార్లగూడెం సర్పంచ్ గా కొలికపొంగు ఉప్పలమ్మ, కట్టుకాచారాం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా బీ.సైధులు, ఆజయ్ తండా సర్పంచ్ గా తేజావత్ శివాజీ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నిర్వహించిన నామినేషన్ల ఉపసంహారణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కాంగ్రెస్ కు పలు చోట్ల వేసిన రెబల్స్ నామినేషన్లు ఉపసంహారించుకున్నారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లో రెండు వార్డులకు సమయం మించి పోవటంతో ఉపసంహారణ చేసుకోలేకపోయారు. ఏకగ్రీవం కోసం రామచంద్రాపురం, కోరట్లగూడెం చివర నిమిషం వరకు కొనసాగిన చర్చలు విఫలమైయ్యాయి. 29 గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నది. ప్రశాంతంగా ఉపసంహారణ కార్యక్రమం ముగియటంతో అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. ఏకగ్రీవమైన పంచాయతీలలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు విచారణ చేపట్టారు.

# మాల్ చెక్ పోస్ట్ వద్ద మద్యం స్వాధీనం




**ప్రజాపక్షం/మర్రిగూడ** : స్థానిక ఎన్నికల ప్రచారంలో ఓటర్లకు పంపిణీ చేయడానికి ఉద్దేశించిన మద్యాన్ని మాల్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు ఓటర్ల కోసం తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.మండలంలోని అజ్జిలపురం గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి కి చెందిన దాదాపు 24 కార్టన్ల బీరును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనలో పాల్గొన్న సంపన్న అభ్యర్థిపై సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటా



**ప్రజాపక్షం/నలగొండ(నకిరేకల్):** అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా గ్రామాన్ని అని విధాలుగా అభివృద్ధి చేసి ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మాద ఎల్లేష్ అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం నకిరేకల్ మండలం ఒగోడు గ్రామంలో ఇంటింటి ప్రచార నిర్వహించి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిసి రోడ్లు డ్రైనేజీ ని నిర్మించి మంచినీటి సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, వార్డు అభ్యర్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత బడుగుల ప్రధాత



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం నల్లగొండ పట్టణంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో పాటు అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కత్తుల సహదేవ్ కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు బొజ్జ శంకర్, ఏర్పుల రవి, ఖయ్యూం బేగ్, నాగిరెడ్డి, గురుజ వెంకన్న గౌడ్, బొజ్జ గోపి, బొజ్జ లక్ష్మీనారాయణ, మాలే చంద్రారెడ్డి, బొజ్జ ఖతర్నాక్, కొప్పుల సైదులు, బొజ్జ పాండు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రతి ఒక్కరు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస్ నేత సూచించారు. శనివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని పట్టణంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి,విగ్రహాల పరిరక్షణ కమిటీ అధ్యక్ష ,కార్యదర్శిలు కత్తుల సహదేవ్,బొజ్జ నాగేష్,మాజీ కౌన్సిలర్లు బొజ్జ శంకరయ్యపాల్గొన్నారు.




**ప్రజాపక్షం/వేములపల్లి:**ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చదివించడం అత్యంత ఉత్తమమని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పుట్టల మధు అన్నారు.శనివారం భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు ఒంటెపాక వంశీ పాల్గొన్నారు.

# చాట్ జిపిటిని అతిగా నమ్మొద్దు




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : గణిత సిద్ధాంతాలను నేటికీ అనువర్తించడం ద్వారా కంప్యూటర్ రంగంలో అభివృద్ధిని సాధిస్తున్నామని రిసోర్స్ పర్సన్, కేంద్రీయ విశ్వ విద్యాలయము అసిస్టెంట్ ప్రొఫసర్ డాక్టర్ అర్చన మోర్య అన్నారు. శనివారం పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మ్యాథమెటిక్స్ విద్యార్థినీ విద్యార్థులకు ఏర్పాటుచేసి న ఎక్స్టెన్షన్ క్లాసు వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్లాసులో చాట్ జీపీటీ ని గుడ్డిగా నమ్మవద్దని, అలాగేబ్రా, జియోమెటరీ కలిసి ఏ విధంగా సమస్యలను పరిష్కరించగలుగుతాయో, పాలినామీలు అనేవి ఏ విధంగా కోడింగ్ లో ఉపయోగపడుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ ఇన్చార్జి ఎం వెంకట్ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ మధుకర్ రెడ్డి కనకయ్య మతిన్ బాల కార్తీక్ శోభ పార్వతి, భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ వేముల వెంకటేశం వెంకటయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఐ అభ్యర్థులను గెలిపించండి

-పలు గ్రామ పంచాయతీలలో దండి సురేష్ విస్తృత ప్రచారం





**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** గ్రామాభివృద్ధి, నిజాయితీతో కూడిన పాలన కోసం సిపిఐ, సిపిఐ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం రఘునాథపాలెం మండలంలోని పంగిడి, చిమ్మపుడి, ఈర్లపుడి తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికి తిరిగి సిపిఐ, సిపిఐ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచార కార్యక్రమంలో దండి సురేష్ మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా సిపిఐ కృషి చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాలు అభివృద్ధి చెందాలంటే నిజాయితీపరులను, అభివృద్ధి కాముకులను ఎన్నికల్లో గెలిపించాలన్నారు. ప్రభుత్వంపై పోరాడి నిధులు సాధించడంతో పాటు నిష్పక్షపాతంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలని అందుకు సిపిఐ అభ్యర్థులు సమర్థులని సురేష్ తెలిపారు. పంగిడి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూక్యా పోలి జామ్లా ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ పర్యటన కార్యక్రమంలో ఖమ్మం నియోజక వర్గ కార్యదర్శి ఎస్‌కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలాం, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, పీట్ల కృష్ణమూర్తి, బానోత్ వీరన్న, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో రెబల్స్.. బుజ్జగిస్తున్న నేతలు..!



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో స్థానిక సమరం ప్రారంభంతో నామినేషన్ ప్రక్రియ జరుగుతుండడంతో మండల పరిధిలోని పలు గ్రామాలలో కాంగ్రెస్‌లో సర్పంచ్ అభ్యర్థుల నుండి ఒకే పార్టీలో పోటాపోటీగా నామినేషన్ ప్రక్రియ ఒకే పార్టీలో ఇద్దరు వేస్తుండటంతో బుజ్జగింపులు ప్రక్రియ కొనసాగుతుంది. కొన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుంచి హెచ్చరికలు జారీ చేయడం మరికొన్ని గ్రామాలలో రాబోయే ఎంపీటీసీ ఎంపీపీ జడ్పిటిసి ఎన్నికలలో పదవులు అందిస్తామని తెలియ పరచడంతో అనేక విధాలుగా పదవులు అందిస్తామని పలు గ్రామాలలో అధిష్టానం బుజ్జగింపులు ప్రారంభించింది. అయినా కూడా కొందరు వినకపోవడంతో నామినేషన్ ప్రక్రియ లో పాల్గొని నామినేషన్ వేస్తున్నారు. ఈ విషయమై అధిష్టానానికి తెలియజేసిన వాటిల్లో చర్యలు తీసుకునే అవకాశం ఉందని చర్చలు కొనసాగుతున్నవి. మండల పరిధిలోని పేరువంచ, మర్లపాడు తదితర గ్రామాలలో తలనొప్పిగా అధికార పార్టీకి మారింది. అసలు అభ్యర్థులు ఎవరో రెండు రోజుల్లో తేలనుంది. ఎవరికి వారే గ్రూపు పంచాయతీలు నిర్వహిస్తూ తామంటే తాము బరిలో ఉండేందుకు నామినేషన్ ప్రక్రియ, చర్చలు బలాబలాలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. తాము నమ్ముకున్న నాయకునికి ఓటేస్తామంటూ గ్రూపు రాజకీయాలు గ్రామాల్లో నడుస్తున్నవి. మండల పరిధిలోని పలు గ్రామాలలో విభేదాలు ఒకే పార్టీలో ఉన్న కలిసి ప్రచారం చేస్తారా లేదా అనే సందేహంలో ఉన్నారు. మరో కొన్ని గ్రామాలలో నామినేషన్ ప్రక్రియకు ఇటువంటి విషయంలో ఉన్నారు. నిన్న మొన్నటికి అభ్యర్థిత్వం కోసం నిలబడే వారు లేక నేడు నామినేషన్ వేసిన వారిని రెబల్స్ను బుజ్జగింపులు తీవ్ర ప్రయత్నం కొనసాగుతుంది. అధిష్టానానికి తలనొప్పిగా మారింది. మరికొన్ని గ్రామాలలో ప్రధాన పార్టీల మధ్య అంతర్గతంగా పొత్తులు నడుస్తున్నట్లు సమాచారం. మరో కొన్ని గ్రామాలలో కోటరి సమాచారం కోసం వ్యక్తుల ఉంచినట్లు సమాచారం కొనసాగుతుంది. ఇరువురు పార్టీల్లో ఎత్తుకు పై ఎత్తు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు ఒకరినొకరు ఒకరినొకరు చర్చించుకుంటున్నారు. చివరికి 17 తేదీన జరిగే ఎన్నికలలో అభ్యర్థుల జాతకం తేలనుంది.

# గ్రామాల్లో సైబర్ క్రైమ్ పోలీసులు మోహరింపు

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని లింగాల, ఎర్రబోయినపల్లి గ్రామాలలో సైబర్ క్రైమ్ పోలీసులు మోహరించినట్లు తెలియ వచ్చింది. సైబర్ క్రైమ్ లో లలో నిందితులైన పోటు ప్రవీణ్, ప్రకాష్ లకోసం మోహరించినట్లు తెలియ వచ్చింది. ప్రధాన నిందితులు గ్రామానికి చెందిన కావడంతో వారి కోసం రెండు గ్రామాలలో సైబర్ క్రైమ్ పోలీసులు రెండు రోజుల నుంచి మొహరించారు. పోటు ప్రవీణ్ ప్రకాష్ వారి బంధువులు దశదిన రోజున నాలుగో తేదీన రోజు కాగానే అరెస్టు అవుతానని జామీను ఇచ్చి స్టేషన్ బెయిల్ పై బయటకు రాగా ఐదో తేదీన అరెస్టు అవుతానని అరెస్టు కాకుండా పరారు కావడంతో జామీను ఉన్నవారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గతంలో వీరికి సహకరించిన వారిని వీరికి సంబంధించిన ఆస్తులు ఎలా వచ్చాయి అనే విషయంపై ప్రవీణ్ ప్రకాష్ లకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారి పూర్తి వివరాలను సేకరించినట్లు సమాచారం తెలియ వచ్చింది. ఎర్ర బోయిన పల్లిలో ఒక ప్రధాన పార్టీకి నాయకత్వం వహిస్తున్న ఈ కుటుంబం సైబర్ క్రైమ్ లో ప్రధాన నిందితులుగా ఉన్న వీరి కుటుంబం పై ప్రత్యేకంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ సమయంలో ఈ కుటుంబం ప్రస్తుతం చిక్కుల్లో పడింది. రాజకీయపరంగా కూడా వెనుకబాటుతనం పడుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో ఆ కుటుంబం తరఫున ఒక ప్రధాన పార్టీ మద్దతుతో నామినేషన్ వేసి బరిలో ఉన్నారు. అదేవిధంగా కల్లూరు మండలం లింగాలకు చెందిన ఏపూరి గణేష్ ను కూడా సమాచారం. దీంతోపాటు ఈ రెండు గ్రామాలలో ఎవరెవరితో సంబంధాలు పెట్టుకున్నారు. అనే సమాచారాన్ని కూడా తీసుకున్నట్లు తెలియ వచ్చింది.

# సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డిజిటల్ అరెస్ట్‌లు నమ్మవద్దని ఖమ్మం టౌన్ ఏసిపి ఎస్‌వి రమణమూర్తి అన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రారంభమైన 'ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్' పేరుతో నిర్వహిస్తున్న సైబర్ క్రైమ్‌ల పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా శనివారం ఖమ్మం ఆర్టీసి బస్టాండ్‌లో ప్రయాణికులకు సైబర్ నేరాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సంర్భంగా ఏసిపి రమణమూర్తి మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారాన్ని, బ్యాంక్ వివరాలు, పాస్‌వార్డులు, ఓటిపిలు ఎవరితోను పంచుకోవద్దన్నారు. వాట్సప్ తదితర సోషల్ మీడియా, మెసెజ్‌ల ద్వారా వచ్చే అపరిచిత లింక్‌లను ఓపెన్ చేయవద్దని సూచించారు. ఫోన్ ద్వారా వచ్చిన ఎటాచ్‌మెంట్లను సైతం క్లిక్ చేయవద్దన్నారు. ఎవరైనా ఫోన్ చేసి డిజిటల్ అరెస్ట్ అయ్యారని విడుదల చెయ్యాలంటే నగదు పంపాలని ఫెక్ కాల్ చేసినా బెదిరింపులకు పాల్పడిన వాటిని నమ్మవద్దన్నారు. వెంటనే సమాచారాన్ని స్థానిక పోలీసులకు, సైబర్‌క్రైమ్ వారికి సమాచారం ఇవ్వాలని ప్రయాణికులకు విజ్ఞాప్తి చేశారు.

# జిల్లాలో విస్తృత తనిఖీలు



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** బాబ్రీ మసీదు కూల్చివేత రోజైన డిసెంబర్ ఆరో తేదిని బ్లాక్‌డేగా నిర్వహిస్తున్న నేపథ్యంలో పోలీసు కమిషనర్ సునిల్‌దత్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేసి భద్రత కట్టుదిట్టం చేశారు. అడిషనల్ డిసిపి లా అండ్ ఆడర్ ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్, బస్టాండ్, హోటళ్లు, రద్ది ప్రదేశాలు, షాపింగ్‌మాల్స్‌లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. దేవాలయాలు, చరిత్రక కట్టడాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి వదంతులు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అనుమానిత వ్యక్తులు, సామాజిక మాధ్యమాల్లో పుకార్లు వ్యాప్తి చేసేవారిపై నిఘాపెట్టామన్నారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఓటేయండి



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని సర్పంచ్ అభ్యర్థి కుతుంబాక నరేష్ ఓటర్లను కోరారు. శనివారం మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ తరుపున పోటీ చేస్తున్న కుతుంబాక నరేష్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వి. వెంకటాయపాలెం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. అన్ని రహదారులను సిసి రోడ్లుగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఆరోగ్య ఉప కేంద్రానికి నూతన భవనంతో పాటు ప్రధాన రహదారిని విస్తరించి డివైడర్, సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు తొలపనూరి దానయ్య, కూరాకుల సత్యం, అనంగుల కోటేశ్వరరావు, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** గ్రామ పంచాయతీల్లో సుపరిపాలన కోసం కాంగ్రెస్ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ తెలిపారు. శనివారం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తుమ్మల యుగంధర్ మండలంలోని చింతగుర్తి, గణేశ్వరం, వేపకుంట్ల గ్రామాల్లో పర్యటించారు. కాంగ్రెస్ తరుపున సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న తమ్మిని ప్రియాంక, చల్లగుండ్ల శ్రీవిద్య, భూక్యా నాగేశ్వరరావు ల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేడ్కర్ వర్ధంతి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** సమానత్వం, న్యాయం కోసం పోరాడిన యోధుడు డా|| బిఆర్ అంబేడ్కర్ అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ తెలిపారు. అంబేడ్కర్ 69వ వర్థంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ జిల్లా కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో డా|| బిఆర్ అంబేడ్కర్ వర్థంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్ర పటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు దేశంలో రక్షణ కల్పించిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్‌ఏ కొండబాల కోటేశ్వరరావు, ఖమ్మం నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వడ్డెబోయిన నర్సింహారావు, బాల గంగాధర్ తిలక్, పలువురు కార్పొరేటర్లు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం అంబేద్కర్ దేశానికి అందించిన గొప్ప వరం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** రాజ్యంగంను అంబేద్కర్ దేశానికి అందించిన గొప్ప వరమని వివిధ పార్టీల నాయకులు పేర్కొన్నారు. మండలంలోని బైరవునిపల్లి లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గుండపనేని లక్ష్మణరావు శనివారం అంబేద్కర్ వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతీ ఒక్కరి హక్కుల భధ్రత కు పునాది అన్నారు. రాజ్యంగంలోని ప్రతీ అక్షరం సామాజిక న్యాయానికి ఇచ్చిన గ్యారంటీ అన్నారు. అంబేద్కర్ చూపిన ప్రతీ మార్గం నేటి తరం కు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కనకబండి సీతారాములు, పెద్దపాక వెంకట్, పెద్దపాక వేంకటేశ్వరరావు, మరికంటి రమేష్,గండు సైదులు, బాలిన కృష్ణంరాజు, కుంచెం బిక్షం తదితరులు పాల్గొన్నారు. నేలకొండపల్లి లో జరిగిన కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ పంచాయతీ అభ్యర్థి పసుపులేటి శ్రీలత, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వికాసం పాఠశాలలో క్రీడా సామగ్రి అందజేత



**ప్రజాపక్షం/భద్రాచలం :** పట్టణంలోని వికాసం పాఠశాల్లో ఐటిడిఏ పిఓ బి రాహుల్ క్రీడా సామాగ్రిని అందిజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు వారికి నచ్చిన క్రీడల్లో నిష్ణాతులను చేయాలని తలంపుతో రూ.60 వేల విలువ గల క్రీడా సామాగ్రిని అందించినట్లు చెప్పారు. 2020 సం.లో న్యూఢిల్లీ మోటా సంస్థ ద్వారా వికాసం స్కూల్ భద్రాచలంలో స్థాపించారని, ఈ సమయంలో కరోనా ఉండటంతో 2022 ఏప్రిల్ మాసంలో ప్రారంభమైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఐటిడిఏల ద్వారా నడబడుతున్న ఏ ఒక్క వికాసం పాఠశాల్లో కూడా ఐటిడిఏ తరుపున ఆటవస్తువులు ఇవ్వలేదని, ప్రథానంగా టేపథానంగా టెన్నీస్ క్రీడా సెట్టు రూ.46 వేల ఖర్చుతో కొనుగోలు చేసి ఇచ్చామన్నారు. పాఠశాలల్లో 60 మంది చదువుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అరుణకుమారి, ప్రియాంక, కృష్ణవేణి, అరుణ, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.